# అభివృద్ధి, సంక్షేమం కేసీఆర్‌కు రెండు కళ్లు..



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా

- అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు
- రూ.4కోట్లతో సీసీ రోడ్లు, రూ.9.6కోట్లతో బీటీ రోడ్లకు శంకుస్థాపనలు

దమ్మపేట, అక్టోబర్ 3 : సీఎం కేసీఆర్‌కు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం తొట్టిపంపు, గున్నేపల్లి, మొద్దులగూడెం, వడ్లగూడెం, అల్లిపల్లి, రంగువారిగూడెం, మారప్పగూడెం, మల్కారం, రాచూరిపల్లి, పెద్దగొల్లగూడెం, దమ్మపేట, మందలపల్లి, ముష్టిబండ పంచాయతీల్లో రూ.4కోట్లతో సీసీ రోడ్డు పనులకు, రూ.9.6కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొద్దులగూడెంలో రూ.14లక్షలతో పల్లె దవాఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. దీంతో మారుమూల గ్రామాల్లో కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. గ్రా మాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభు త్వం పని చేస్తోందన్నారు. ప్రతి గ్రామాన్ని పట్టణాలకు ధీటుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే మెచ్చాకు మహిళలు, నాయకులు గ్రామగ్రామాన పూలు చల్లుతూ.. హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం గజమాలను వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మొద్దులగూడెంలో ఎమ్మెల్యే మెచ్చా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, రైతుబంధు జిల్లా కన్వీనర్ రావు జోగేశ్వరరావు, సర్పంచ్, ఉపసర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లు, దారా యుగంధర్, మండల అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు, కార్యదర్శి దొడ్డా రమేశ్, ఎంపీడీవో ఆర్‌సీహెచ్ నాగేశ్వరరావు, ఏవో శీలం చంద్రశేఖర్‌రెడ్డి, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ బాబు, ఉద్యమకారులు గాజుబోయిన ఏసుబాబు, పండూరి వీరబాబు, పానుగంటి చిట్టిబాబు, జలగం వాసు, రావుల శ్రీనివాసరావు, రూప్‌సింగ్, బొల్లికొండ ప్రభాకర్, కొర్సా సాగర్, మండలంలోని ప్రజాప్రతినిధులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే..



మాట్లాడుతున్న ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు

- వైరాలో మదన్‌లాల్ గెలుపు ఖాయం
- ఏన్కూరు మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఎంపీ నామా
- బావబామ్మర్దులుగా ముందుకు సాగుతాం.. : ఎమ్మెల్యే రాములునాయక్

వైరాటౌన్, అక్టోబర్ 3 : కేసీఆర్ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన చరిత్ర సీఎం కేసీఆర్‌ది అని, రాబోయే ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, ప్రతి బూత్‌లో వచ్చే మెజార్టీ సీఎం కేసీఆర్ వద్ద మనందరి గౌరవాన్ని మరింతగా పెంచుతుందని బీఆర్‌ఎస్ లోక్‌సభా పక్ష నాయకుడు, ఖమ్మం ఎంపీ, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఏన్కూరులోని కమ్మవారి కల్యాణ మండపంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సురేశ్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా నామా పాల్గొని మాట్లాడారు. చిన్నచిన్న సమస్యలుంటే నేను చూసుకుంటాను.. ప్రతి ఒక్కరూ సమైక్యంగా ఎన్నికల కురుక్షేత్రంలోకి దిగి బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. రైతుబిడ్డగా సీఎం కేసీఆర్ క్షేత్రస్థాయిలో ఎన్నో కష్టాలు దగ్గరగా చూశారని, నాడు ఎక్కడ చూసినా కరెంటు కోసం విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నాలు జరిగేవన్నారు. సాగు, తాగునీరు కోసం పోటీపడి ధర్నాలు చేసేవారని, కానీ.. నేడు ఆ పరిస్థితిని పూర్తిగా మార్చేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. 12 రాష్ట్రాల నుంచి 25 లక్షల మంది తెలంగాణకు వచ్చి పనులు చేసుకుంటూ బతుకున్నారంటే ఏస్థాయిలో అభివృద్ధి జరిగిందో అర్థమవుతుందన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే వస్తుందని, మూడోసారి కూడా కేసీఆర్ సీఎం అవుతారని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు.

**బావబామ్మర్దులుగా ముందుకు సాగుతాం.. : ఎమ్మెల్యే రాములునాయక్**

వలస పాలనలో ఎన్నో కష్టాలు పడి నష్టపోయిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అద్భుతంగా అభివృద్ధి చేసిన కేసీఆర్‌కు అండగా ఉండి.. పార్టీ అభ్యర్థి మదన్‌లాల్‌ను గెలిపించుకుందామని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఐక్యంగా ముందుకు సాగుదామన్నారు. తాను, మదన్‌లాల్ బావబామ్మర్దులుగా సమైక్యంగా ముందుకు సాగి వైరా సీటు గెలుచుకుంటామన్నారు.

**వైరా బీఆర్‌ఎస్‌దే..: బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్**

వైరాలో బీఆర్‌ఎస్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని, ఇప్పటికే గెలుపు ఖాయమైందని పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ అన్నారు. ఎంపీ నామా, ఎమ్మెల్యే రాములునాయక్ నిర్దేశకత్వంలో ముందుకు సాగి సీటు గెలిచి కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఏన్కూరు జడ్పీటీసీ బాదావత్ బుజ్జి, సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతు నాయకులు మేడా ధర్మారావు, లచ్చగూడెం ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఘర్షణలో 11 మంది రిమాండ్

పాల్వంచ రూరల్, అక్టోబర్ 3 : పెద్దమ్మగుడి పరిసరాల్లోని ఒక ఫంక్షన్ హాల్లో జరిగిన ఘర్షణలో రూరల్ పోలీసులు 11 మందిని మంగళవారం అరెస్టు చేశారు. ఈనెల ఒకటో తేదీన అప్పలనాయుడు అనే వ్యక్తి తన మనవరాలి బారసాల కార్యక్రమాన్ని పెద్దమ్మగుడి వద్ద గల కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించాడు. భోజనం వడ్డన విషయంలో నిర్వాహకులకు, క్యాటరింగ్ సిబ్బందికి మధ్య ఘర్షణ జరిగింది. క్యాటరింగ్ చేసే రాకేష్ అనే యువకుడు జగన్నాథపురానికి చెందిన కొందరిని పిలిచి నిర్వాహకులతో గొడవకు దిగి నలుగురిపై దాడి చేశాడు. దీంతో అప్పలనాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సాయిప్రకాష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. ఫిర్యాదు అందుకున్న పోలీసులు విచారణ జరిపి రాకేష్, వంశీ, నరేష్, సాయి, శ్రీనులతోపాటు మొత్తం 11 మందిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.




## చెప్పుకోండి

1. భూమికి అత్యంత సమీపంలో ఉన్న గ్రహం ఏది?
2. 1857లో సిపాయిల తిరుగుబాటు ఎక్కడ ప్రారంభమైంది?
3. అక్షాంశాలు, రేఖాంశాల్లో ఏవి కాలాన్ని సూచిస్తాయి?



## దొంగ దొరికిండు

కథ

**ఒక** ఊళ్లో ఇద్దరు వ్యాపారులు ఉండేవాళ్లు. వారిలో రహీం నూనెలు అమ్మేవాడు. సలీం కిరాణా సరుకులు, కూరగాయలు అమ్మేవాడు. వీళ్లు మొదట్లో మంచి స్నేహితులు. పక్కపక్కనే పోటీపడి వ్యాపారం చేస్తుండటంతో.. ఇప్పుడు ఇద్దరికీ క్షణం పడటంలేదు. ఒకరు మరొకరిపై గుర్రుగా ఉంటున్నారు. ఒకసారి పెద్ద గొడవ అయింది. ఎవరికి వాళ్లే ఊళ్లో పెద్దమనిషి దగ్గర ఫిర్యాదు చేశారు. ''నేను నూనె అమ్ముకుంటుంటే.. ఈ సలీం వచ్చి నన్ను మాటల్లో పెట్టిండు. నేను ఇంట్లోకి పోయి వచ్చే సరికి.. నా గల్లపెట్టెలో పైసల మూటను మాయం చేసిండు. పైసాపైసా కూడపెట్టుకున్న సొమ్ము అది. దయచేసి నాకు న్యాయం చేయండి!'' అని రహీం పెద్దమనిషితో మొరపెట్టుకున్నాడు. అంతా విన్న తర్వాత పెద్దమనిషి.. ''ఇదంతా నిజమేనా!?'' అని సలీంను అడిగాడు. ''లేదు లేదు! ఆ పైసల ముల్లె నిజంగా నాదే!'' అన్నాడు సలీం. ఇద్దరి వాదనా విన్నాక పెద్దమనిషి ఒక పరీక్ష పెట్టాడు. ఓ పళ్లెంలో నీళ్లు తెప్పించి, మూట విప్పి పైసలన్నీ అందులో పోశాడు. కొద్దిసేపటి తర్వాత ఆ పెద్దమనిషి సలీంను దొంగగా నిర్ధారించాడు. ''అసలు దొంగ నువ్వే! నీకు రెండు వందల రూపాయల జరిమానా విధిస్తున్నా!'' అని చెప్పి, పైసల మూటను రహీంకు అప్పగించాడు. అప్పుడు లబోదిబో మంటూ..

''తప్పయింది. క్షమించండి!'' అని వేడుకున్నాడు సలీం. అయితే, సలీమే దొంగ అని పెద్దమనిషి ఎలా కనిపెట్టాడో అక్కడ ఉన్నవాళ్లకు అర్థం కాలేదు. అది గమనించిన పెద్దమనిషి.. ''ఈ పైసలను నూనె దుకాణం నడిపే రహీమే పైసాపైసా కూడబెట్టాడు. అందుకే, వీటిని పళ్లెంలోని నీళ్లలో పోయగానే.. పైసలకంటిన నూనె నీళ్ల మీద తేలింది!'' అని అసలు విషయం వివరించాడు.

• కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి





## పదసృష్టి

**కింద** ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Problem

Ex : Role



## టంగ్ ట్విస్టర్స్

Brisk brave brigadiers brandished broad bright blades, blunderbusses, and bludgeons balancing them badly.

## జవాబులు

చెప్పుకోండి : 1. శుక్రుడు, 2. మీరట్, 3. రేఖాంశాలు

ఆ పదమేంటి? : STAR

## పెద్దల మాట


ఇచ్చింది మరిచిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకం ఉంచుకోవడమే.. నిజమైన స్నేహం.

• మహాత్మా గాంధీ

## చిటెక్ హ్యాండ్స్


డి. నితిన్, కాట్రియాల





పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com

## ఆ పదమేంటి?




ఇచ్చిన ఆధారాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.

## జతచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి.

